A

అడల్ట్స్ ఓన్లీ కథ!

# కాశ్మీర పవన

''లాభంలేదండి! మరో పక్షం రోజుల వరకు శుభముహూర్తం లేదు'' పెదవి విరిచారు శాస్త్రిగారు.

ఆ మాటతో కొత్తపెళ్లికొడుకు పవన్ ముఖం చిన్నబోయింది. అంతలో వాళ్ళ నాన్నగారైన నారాయణరావు కల్పించుకుని-

''బాగా చూడండి శాస్త్రిగారు! మరో పక్షం రోజులంటే... పెళ్లిచేసి వాళ్ళను అన్ని రోజులు దూరంగా పెట్టడం బాగుండదు కదా?''

''మన చేతుల్లో ఏం వుంటుందండీ? అశుభ ఘడియల్ని శుభఘడియలుగా మార్చలేం కదా? కళ్యాణం జరిగిన నిన్ననే గర్భాదాన కార్యక్రమం కూడా జరిపించేసి వుంటే బాగుండేది. పెళ్లికూతురికి వంట్లో నలతగా వుందంటూ నిన్న జరిపించలేదు. ఇప్పుడేమో ముహూర్తాలు బాగాలేవు. నా మాట విని పదహారు రోజుల పండగ రోజే కార్యాన్ని పెట్టుకోండి'' అంటూ సలహా ఇస్తున్న శాస్త్రిగారివైపు మింగేసేలా చూశాడు పవన్.

వదిన పక్కన తలొంచుకుని అణకువగా కూర్చొని వున్న పెళ్లికూతురు కాశ్మీర ఓరకంట అతని ఇబ్బంది గమనించి ముసి ముసిగా నవ్వుకుంటోంది.

''శాస్త్రిగారూ! మీరు చెప్పిందే బాగుంది. మనం ఎంతగా కంప్యూటర్ యుగంలో వున్నా తరతరాలుగా వస్తున్న ఆచారాలూ, సంప్రదాయాలను వదిలిపెట్టడం వివేకం కాదు. మనకు కావాల్సింది పిల్లలు క్షేమంగా సంతోషంగా వుండడమే. అందుకని మీరు చెప్పినట్టే చేద్దాం. కానీ అమ్మాయిని మాత్రం మాతో పిల్చుకెళ్తాం. ఎలాగో కోడలి చేత మా ఇంట్లో దీపం పెట్టించాలిగా ఆ తంతు చేసినట్టూ వుంటుంది అమ్మాయికి తన అత్తారింట్లో అలవాటు పడినట్టూ వుంటుంది. మీరేం అంటారు వదినా?'' అంటూ కాశ్మీర తల్లిగారిని పవన్ వాళ్ళ అమ్మ శారద అడిగింది.

ఆమె ఒక్క క్షణం తటపటాయించి భర్తవైపు చూసింది.


''ఏం శాస్త్రిగారు? ఇలా మూడు రాత్రులు గడపకుండానే అమ్మాయిని అత్తారింటికి పంపొచ్చా?'' అడిగారు కాశ్మీర తండ్రి నరసింహారావు.

''పంపొచ్చనుకోండి. కానీ... '' అంటూ ఆగారు శాస్త్రిగారు.

ఇంతలో శారద అందుకొని ''మీకా భయం అక్కరలేదు. అమ్మాయిని నా పక్కనే పడుకోబెట్టుకుంటాను సరేనా?'' అడిగింది.

ఆ మాటతో గాలితీసిన బెలూన్‌లా అయిపోయింది పవన్ పరిస్థితి!

అప్పటికి కాశ్మీర పవన్‌తో వాళ్ళ ఇంటికొచ్చి మూడు రోజులు అయింది. ఈ మూడు రోజులు కొత్త పెళ్లికూతుర్ని చూసేందుకు వస్తున్న చుట్టాలూ, ఇరుగూపొరుగూ వాళ్ళ సందడితో ఇద్దరికీ ఏకాంతమే దొరకలేదు.



యం.డి. యస్థాన్

ఆరోజు రాత్రి భోజనాలప్పుడు ఎలాగో ఇద్దర్నీ ఒంటరిగా వదిలారు. కాశ్మీర మామూలుగానే వున్నా పవన్‌కు మాత్రం చాలా అసహనంగా వుంది.

దురదృష్టం అంటే నీదేరా పవన్ 'కాశ్మీర' ఆ పేరుకు నూరుపాళ్ళు న్యాయం



c m y

చేసేలా వుందామె అందం. అయినా కనీసం ఆమెను తాకే యోగం తనకు లేకపోవడం దురదృష్టం కాక మరేమిటి? ఇంతకంటే కఠినమైన శిక్ష తనకేముంటుంది? విరక్తిగా అనుకున్నాడతను.

మంచులో తడిసిన గులాబి మొగ్గలా వున్న ఆమె అధరాలవైపు ఆశగా చూస్తూ-

''శోభనం పోస్ట్‌పోన్ అయిందని బాధగా వుంది కదూ!'' అడిగాడు.

''.....''

''నాకు తెలుసులే! ఎంతయినా తెలుగింటి ఆడపిల్లవుకదా? బయటపడడం లేదంతే. డోన్ట్‌వర్రీ నేనో ఉపాయం ఆలోచించాను''

ఆసక్తిగా అతని వైపు చూసిందామె.

''మరేం లేదు! రాత్రికి నేను బాత్‌రూమ్‌లో నీకోసం వెయిట్ చేస్తువుంటాను. మమ్మీ నిద్రపోయాకా నువ్వు వచ్చేయి. నా బెడ్‌రూమ్‌లో డాడీ వుంటున్నారు. నేనూ అదే పని చేస్తాను. నువ్వొచ్చేశావంటే చాలా థ్రిల్లింగ్‌గా వుంటుంది''

''మరీ..!'' అంటూ నసిగిందామె.

''శుభముహూర్తం కాదనా! అయినా తాళికట్టే దానికి ముహూర్తం కావాలిగానీ కాపురం చేసేదానికెందుకు? ఈ పెద్దోళ్ళకేం పనిలేక ముహూర్తాలంటూ ప్రాణాలు తోడేస్తున్నారు. ఏమంటావు వస్తావుగా?'' ఆమె అందంగా నవ్వింది.

★ ★ ★

డాడీ నిద్రపోయాడని నిర్ధారించుకున్న వెంటనే బాత్‌రూమ్‌లో చేరిపోయాడతను. దాదాపు గంటసేపు ఎదురుచూశాక ఎవరో వస్తున్నట్టు అలికిడైంది. అతని ఆనందానికి అవధుల్లేవు. వెంటనే ఎలర్ట్ అయి తలుపు దగ్గరగా వెళ్ళాడు కాశ్మీరను సర్‌ప్రైజ్ చేద్దామని. తలుపు తెరచీ తెరవగానే గట్టిగా వాటేసుకున్నాడు.

''చచ్చాన్రా దేవుడోయ్! ఒరేయ్ అడ్డగాడిదా నీకిదేం పాడుబుద్ధిరా నన్ను వాటేసుకున్నావు?''

అప్పటికి కాని తన తప్పు అర్థం కాలేదు పవన్‌కు. వచ్చింది కచ్చితంగా కాశ్మీరే అనుకుని నాన్నగారిని కౌగిలించుకుని అతని చేత చివాట్లు తిని కందిపోయిన ముఖంతో వచ్చి పడుకున్నాడు.

★ ★ ★

ఉదయన్నే కాఫీ కప్పుతో వచ్చి పవన్‌ను నిద్రలేపి 'గుడ్ మార్నింగ్' చెప్పింది కాశ్మీర.

అతనా కప్పు అందుకుని పక్కన పెట్టి ఆమె చేయిపట్టి లాగాడు. దాంతో అమాంతం అతని వళ్ళోకొచ్చి పడిందామె.

''రాత్రి ఏంటమ్మా నువ్వు రాలేదు'' ప్రేమా, చిరుకోపం మిళితమైన రొమాంటిక్ గొంతుతో అడిగాడు.

''అత్తయ్యగారు కబుర్లు చెబుతూ వుంటే వింటూనే- ఎప్పుడు నిద్రపట్టేసిందో నాకే తెలీదు''

''రాత్రి ఏం జరిగిందో తెలుసా?''

''తెలుసు! మావయ్య అత్తయ్యతో చెబుతుంటే విన్నాను. అయినా మీకంత తొత్రం ఎందుకు?''

''మరేం చేయను? మనసంతా నిన్నే నింపుకుని తనువంతా పరితపిస్తుంటే విరహాల వాకిళ్ళలో నిలిచి ఎంతగా అల్లాడుతున్నానో నీకేం తెలుసు?'' ఆమె మెడవంపులో ముద్దుపెట్టుకుంటూ అన్నాడు.

''ఎడబాటులో కూడా తీయదనం వుంటుందిగా'' అతనివైపు తిరిగి అతని మీసకట్టును సరిచేస్తూ చెప్పింది.

''అదీ కవులు చెప్పే కల్పన. నిజానికి నాకు మాత్రం నరకంలా వుంది'' అంటూ తన చేతులకు పని కల్పించాడతను.

అతను చేస్తున్న అల్లరికి ఆమె కిలకిలా నవ్వుతూ ''వదలండీ! కాఫీ ఇచ్చి రెండు నిమిషాల్లో తిరిగి రాకుంటే అత్తయ్య ఇక్కడకు వస్తానంది'' ఆ మాటతో ఠక్కున ఆమెను వదిలేశాడతను.

సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చాడు పవన్. వంటింట్లో కాశ్మీర ఒంటరిగా వుండడంతో అమితానందం

అని



పించి మెల్లగా వెళ్ళి ఆమెను వెనుకనుంచి కౌగిలించుకున్నాడు. అతని చిలిపి చేష్టలకి పరవశిస్తూనే ''వదలండీ!'' అంటూ తియ్యగా కోప్పడింది.

''మమ్మీ ఏది?'' ఆమెను తన బాహువుల్లో బంధించి అడిగాడు.

''మీ మావయ్యగారికి జ్వరమంటే చూసొస్తానని వెళ్ళారు. ఈపాటికి వచ్చేస్తూనే వుంటారు మా మంచి శ్రీవారు కదూ? వదలండీ''

''దొరక్క దొరక్క దొరికావు, నిన్ను వదలుతానా?'' అంటూ సున్నితంగా ఆమె చెవి కొరికాడతను.

''ఇదిగో నాకూ మూడ్ వచ్చేస్తోంది. తరువాత మీ ఇష్టం'' అతన్ని మరింత హత్తుకుంటూ చెప్పిందామె.

''నాకు కావాల్సింది అదేగా'' ఆమె ఎదలో తల దాచుకుంటూ అన్నాడతను. అతని జుట్టును సవరిస్తూ- ''ఎలాగో వారం ఆగారు, మరో వారం ఆగొచ్చుగా?'' ప్రేమగా అడిగింది.

''నా వల్లకాదు'' అంటూ ఆమెను చేతుల్లో ఎత్తుకున్నాడతను.

ఇంతలో- ''శారదా... శారదా!'' అంటూ పక్కింటి తాయారమ్మ వచ్చింది. దాంతో అతన్ని విడిపించుకుని కిచెన్లో నుంచి బయటకు వచ్చింది కాశ్మీర.

''నువ్వా అమ్మాయి! మీ అత్తయ్య ఏది? సరేలే ఇదిగో మీ పేపరు, ఇది ఇద్దామని వచ్చాను'' అంటూ ఆరోజు పేపరు ఇచ్చి ఆమె వెళ్ళబోతుంటే ''కూర్చోండి పిన్నిగారు కాఫీ తాగి వెళ్దురు'' అంటూ ఆమెను కూర్చోబెట్టింది కాశ్మీర.

పళ్ళు పటపటలాడిస్తూ ఆమె వైపు చూశాడు పవన్. ఆమె అల్లరిగా నవ్వుతూ కాఫీ చేసింది. ఇంతలో శారద రావడంతో ఉసూరంటూ లోనికెళ్ళిపోయాడతను.

## అరుదైన నటి

**కొంతమంది నటులు చాలా అరుదుగా ఉంటారు. నటనని నటనలా కాకుండా చాలా సహజంగా భావిస్తారు. అలాంటి అరుదైన నటీమణుల్లో టాబూ ఒకరు. ఆమె ఏ సినిమాలో నటించినా ఆ సినిమా ప్రత్యేకతని సంతరించుకుంటుంది. సినిమా షూటింగ్స్‌ని పక్కన పెడితే ఆమె ఎంతో సింపుల్‌గా ఉంటుంది. ఈమధ్య జరిగిన ఓ ఫంక్షన్‌లో ఆమె వస్త్రధారణ సంప్రదాయానికి అద్దం పట్టింది. ఈ ఫంక్షన్‌లో ఆమె తెల్లని లక్నోయి అవుట్‌ఫిట్, జ్యూయలరీతో అందంగా కన్పించింది. మేకప్‌లూ, పేకప్‌లతో విసిగిపోయే నటీనటులకి ఇలాంటి ఫంక్షన్లు ఆటవిడుపులాంటివే మరి!**

★ ★ ★

అతను హుషారుగా కాశ్మీరను బైక్ మీద కూర్చోబెట్టుకుని బయలుదేరాడు. ''కాశ్మీ! ఇప్పుడు మనం వెళ్ళేది సినిమాకు కాదు''

''మరీ?''

''మా ఫ్రెండు గెస్ట్‌హౌస్ ఖాళీగా వుంది తాళాలు పట్టుకొచ్చాను''

''ఎందుకూ?''

''ఎందుకా? అందాలవిందు ఆరగిద్దామనీ''

''వద్దు పవన్ ప్లీజ్''

''అలా అంటావేమిటి? శోభనం నీకు ఇష్టం లేదా?''

''ఇష్టం లేదని కాదు. ఎవరింట్లోనో భయ భయంగా తొలి అనుభవం ఏం బాగుంటుంది చెప్పు?''

''ఆ భయం ఏం అక్కర్లేదు అక్కడ మనం తప్ప ఎవరూ వుండరు. నువ్వేం మాట్లాడకు'' అంటూ బైక్‌ను గెస్ట్‌హౌస్‌లోకి పోనిచ్చాడతను. ఆమె భయ పడుతూనే అతని వెంట లోనికి వెళ్ళింది.

ఆమెను అమాంతం చేతుల్లో ఎత్తుకుని బెడ్ రూమ్‌లోకి నడిచి ఆమెను బెడ్‌మీద వేశాడు. తరు వాత ఆమె పక్కలో చేరి పెదాలందుకోబోయాడు.

ఇంతలో గుడిగంటలు వినిపించి ఆమె అతన్ని తప్పించుకుని-

''ఇక్కడ దగ్గరలోనే గుడి వున్నట్టుందే?'' అడి గింది.

''అవును పక్కనే రంగనాయకుల స్వామి గుడి వుంది'' ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరగా లాక్కుంటూ అన్నాడు.

''ముందు గుడికెళ్ళి వద్దామా?'' అతని గడ్డం పట్టుకుని బ్రతిమాలింది. దాంతో కాదనలేకపో యాడతను.

పవిత్ర పినాకినీ తీరాన వెలసివున్న శ్రీరంగనా యకుల స్వామి గుళ్ళోకి ప్రవేశించారిద్దరూ. ప్రశాం తమైన ఆ గుడి పరిసరాలను చూసి మురిసిపో యింది కాశ్మీర. భక్తిగా చేతులు జోడించి కళ్లు మూసుకుంది.

అతను మాత్రం కన్నార్పకుండా ఆమెనే చూస్తు న్నాడు. తరువాత గుడి సముదాయం మొత్తం ఇద్దరు కలియతిరిగారు. చాలా విశాలమై నది ఆ గుడి ఆవరణ. అన్నీ చూసేసరికి రెండు గంటల సమయం పట్టింది. గుడి బయటకు వచ్చేటప్పటికి సన్నగా తుంపర్లు పడుతున్నాయి.

''ఇప్పుడేం చేద్దాం?'' అడిగాడతను.

''చేసేదేముంది? వర్షం పెద్దద య్యేలా వుంది. మనం ఎంత త్వరగా ఇంటికి వెళ్లిపోతే అంత మంచిది లేదంటే అత్తయ్య మావయ్య కంగారుపడొచ్చు'' అతని వైపు జాలిగా చూస్తూ చెప్పిం దామె. ఆమె చెప్పింది సబబుగానే తోచడంతో బుద్ధిగా బైక్ స్టార్ట్ చేసి ఇంటి దారిపట్టాడు.

కాశ్మీర సహచర్యంలో పదిహేను రోజులు పది హేను నిమిషాల్లా అయిపోయినట్టు అనిపించింది పవన్‌కు. ఆరోజు కాశ్మీర పుట్టింట్లో - ముత్తయిదు వులు కాశ్మీరకు నలుగుపెట్టి స్నానం చేయించి శోభ నపు పెళ్లికూతుర్ని ఆట పట్టిస్తూ ముస్తాబు చేశారు.

ఆమె నోట్లో తాంబూలం పెట్టి చక్కని పల్లెపా టలతో పసుపుదారంలో పలకలగుండ్లు కూర్చారు. కాశ్మీర టేస్ట్‌కు తగ్గట్టు ఆ నిండు వెన్నెల రాత్రిలో వాళ్ళ తొలిరేయిని మేడమీద సన్నజాజి పందిరి క్రింద ఏర్పాటు చేశారు.

ఇద్దరికీ మనసులో ఏ భయాలూ, సందేహ సంకోచాలు లేవు. పుచ్చపువ్వులా వెన్నెలా, కావాల్సి నంత ఏకాంతం సన్నజాజి పందిరి నుంచి వస్తున్న తియ్యటి మత్తుగొలిపే సువాసన.

కొద్దిదూరంలో ప్రశాంతంగా ప్రవహిస్తున్న పెన్నమ్మ గలగల సవళ్ళు లీలగా వినిపిస్తున్నాయి.

మరికొద్ది దూరంలో సంగమేశ్వరస్వామి ఆల యగోపురం అద్భుతంగా దర్శనం ఇస్తోంది.

రతీమన్మథులకు కూడా మతిపోయేలా వున్న ఆ యువజంట తొలి సంగమానికి తామే సాక్షి అన్నట్టు కొబ్బరాకులు చిన్నగా వూగుతూ తమ సంతోషాన్ని తెలియజేస్తున్నాయి.

ఈ పక్షం రోజులు తనను ముప్పుతిప్పలు పెట్టిన గడుసమ్మాయి ఏమీ తెలియని అమాయ కురాలిలా తలచుకుని వొద్దికగా కూర్చో నుందికాశ్మీర.

తన చూపుడువేలితో ఆమె చుబుకం పట్టి ఎత్తా డతను. ఆమె సిగ్గుల మొగ్గవుతూ కనురెప్పలు వాల్చింది. ఆమె నుదుటిమీద చుంబించాడతను.

సరసపు సమరానికి తొలిమెట్టు ఆ ముద్దు. అలా అలా ముద్దుల ప్రయాణం ఆమె కనురెప్ప లను తాకి, చెవులతో గుసగుసలాడి ముక్కుపుడ కను పలకరించి అధర మధుసుధలను గ్రోలింది. అప్పటికి ఆమెలో కదలిక ఆరంభం అయింది.

అంత చల్లటి వాతావరణంలోను స్వేదంతో తడిసి ముద్దయినారు ఇద్దరూ.

కొబ్బరాకుల చాటు నుండి వెన్నెల కిరణాలు ఆమె మీదపడి ఆమె నుదుటిమీద స్వేదబిందు వులు వింతగా మెరుస్తుంటే ఆరంభించిన చోటే ముద్దుల ప్రయాణాన్ని ఆపి- ''థాంక్యూ! థాంక్యూ వెరీమచ్!'' అలసటగా అంతకుమించి ఆనందంగా అన్నాడతను.

తాపం తీరాక సిగ్గమ్మ గుర్తుకొచ్చి నూలుపోగు లేని దేహం మీదకు దుప్పటిని లాక్కుందామె. అతను కూడా అందులో దూరి ఆమె కళ్ళల్లో ప్రేమగా చూస్తూ ''ఈ పదిహేను రోజులు మనం ఎంత ఆనందాన్ని మిస్ అయ్యాము కదా? అంతా ఆ శాస్త్రి వల్లే'' చిరుకోపంగా అన్నాడు.

ఆమె తన సహజధోరణిలో అందంగా నవ్వి అసలు విషయం చెప్పింది.

''అమ్మదొంగా! ఇదంతా నీ పనా? ఎందుకిలా చేశావు?'' అడిగాడు.

''ఇద్దరు అపరిచిత వ్యక్తులను పెళ్లి పేరుతో ఏకం చేసి వెంటనే గదిలోకి నెట్టేస్తే, ఎంతో మధుర మైన ఆ రాత్రిలో వాళ్ళు ఎంత మాధుర్యాన్ని పొందగలరు? అందుకే ముందు మనసులు కల వాలి. ఒకరి గురించి ఒకరికి అవగాహన పెరగాలి. ఇలా ఏ భయం లేకుండా పొల్గొని ఆనందాన్ని మన సారా ఆస్వాదించాలి. అందుకనే మన పెళ్లిరోజు వంట్లో నలతగా వుందంటూ తప్పించుకున్నాను. మా వదిన సహాయంతో శాస్త్రిగారి చేత అలా పలి కించాను. అయినా అబ్బాయిగారు వదులుతారా? ఎన్ని విధాలుగా అల్లరి చేశారు? ఎలాగో చాకచ క్యంగా తప్పించుకున్నాను'' అతని ముక్కుపట్టి వూపుతూ చెప్పింది.

''అమ్మనా అందాల రాక్షసి! నీకెన్ని తెలివితే టలే! వుండు నీ పని చెబుతాను'' అంటూ ఆమె బుగ్గ కొరికాడతను.

''ఎంత ఎంత ఎడమైతే అంత తీపి కలయిక శ్రీవారూ! తెలీదా?'' ముసిముసిగా నవ్వుతూ చెప్పిందామె.

''నాకదంతా తెలీదు, వడ్డీతో సహా వసూలు చేసుకుంటాను'' ఆమె చెవి మెలేస్తూ అన్నాడతను.

''చక్రవడ్డీతో సహా సమర్పించుకుం టాను మహానుభావా! ముందు చెవి వద లండి'' అతని వైపు మురిపెంగా చూస్తూ చెప్పిందామె.

ఇక విజృంభించటం అతని వంత యింది. నిండు జాబిలి వెండిమబ్బుల చాటున దాక్కుంటున్నాడు.

ఆ సరసక్రీడను ఓరకంట గమనిస్తూ యువజంటను ఆశీర్వదిస్తున్నట్టుగా వూగుతున్నాయి కొబ్బరాకులు.

☆

